RNI NO:APTEL/2018/76747

# నవతరం

తెలుగు దిన పత్రిక

NAVATARAM TELUGU DAILY

ఎడిటర్ : శిరిగిరి వరదరాజు

పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం | సంపుటి : 11 | సంచిక : 327 | AP/TEL/2018/76747 | ఆదివారం 04 - 01 - 2026 | పేజీలు : 04 | వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor



35 రోజులకు శ్రీవారి మెయిన్ హుండీ

ఆదాయం రూ. 1 కోటి, 87 లక్షల, 33 వేలు.



నాడు వైసిపి పాలనలో విధ్వంసం నేడు

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం




# ఇది ఘనమైన ఆరంభం

## పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం

## బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు

## దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి

**ఆంధ్రప్రదేశ్, నవతరం :**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్–డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో–ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను

మిగతాది 2 లో...

# ఎంజీ నరేగాను కొనసాగించాలి

**తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం**

- నరేగాను యథాతథంగా కొనసాగించాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- సభలో తీర్మానాన్ని ప్రవేశ-పెట్టిన మంత్రి సీతక్క
- కొత్త చట్టానికి తెలంగాణ వ్యతిరేకమని తెలియజేయాలనే ఈ తీర్మానం చేశామన్న సీఎం



**తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం**

**తెలంగాణ, నవతరం :**

ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు గ్రామీణ పేదల జీవితాలను మళ్లీ అస్తవ్యస్తం చేసే ప్రమాదం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మార్పుల వల్ల గ్రామాల్లో పని దొరకక పేదలు మళ్లీ పట్టణాలకు వలస బాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఆనాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని సీఎం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి ప్రత్యామ్నాయంగా కేంద్రం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్%–%గ్రామీణ (వీబీ%–%జీరామ్‌జీ)'ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శుక్రవారం సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. జాతీయ ఉపాధి హామీ పథకంలో నుంచి గాంధీ పేరును తొలగించడంతో పాటు పలు కీలక మార్పులు చేస్తూ కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తిరస్కరిస్తోందని స్పష్టం చేస్తూ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. ఉపాధి హామీ చట్టంపై, దానిలోని సాధకబాధకాలపై ఈ సభలో విస్తృతంగా చర్చ జరిగింది. తీర్మానంపై జరిగిన

మిగతాది 2 లో...

# జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్ దేనన్న అమర్నాథ్

ఉత్తరాంధ్ర ప్రజల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కితాబు

ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయని వ్యాఖ్య

**ఆంధ్రప్రదేశ్, నవతరం :**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు

మిగతాది 2 లో...



# బంగ్లాదేశ్‌లో దాడికి గురైన హిందూ వ్యాపారి మృతి

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఖోకన్ చంద్ర దాస్ మృతి
- షరియత్‌పూర్ జిల్లాలోని క్యూర్‌బంగా బజార్‌లో ఖోకన్‌పై దుండగుల దాడి
- దుండగుల నుంచి తప్పించుకునే క్రమంలో చెరువులో దూకిన ఖోకన్

**అంతర్జాతీయం, నవతరం :**

బంగ్లాదేశ్‌లోని షరియత్‌పూర్ జిల్లా, క్యూర్‌బంగా బజార్‌లో ఫార్మసీ నిర్వహిస్తున్న హిందూ వ్యాపారి ఖోకన్ చంద్ర దాస్, ఢాకాలోని నేషనల్ బర్న్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్‌పై కొందరు దుండగులు దాడి చేసి నిప్పంటించగా, వారి నుంచి తప్పించుకునేందుకు ఆయన చెరువులో దూకారు. పోలీసులు, స్థానికులు ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. దుకాణం మూసి ఆటోలో ఇంటికి వెళుతుండగా, మార్గమధ్యంలో కొందరు దుండగులు ఆటోను ఆపి, పదునైన ఆయుధాలతో ఆయనపై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించగా, వారి నుంచి తప్పించుకునేందుకు ఖోకన్ రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకారు.



# తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

**పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్**

రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్ కల్యాణ్

పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన

**తెలంగాణ, నవతరం :**

తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదించిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన

మిగతాది 2 లో...



# అవినీతి తిమింగలాలపై ఏఐ అస్త్రం.

**ఇక పని పడతామన్న ఆంధ్రప్రదేశ్ ఏసీబీ డీజీ**

అవినీతిపరుల బినామీ ఆస్తులపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో నిఘా

అవినీతి తిమింగలాల పని పడతామన్న ఏసీబీ డీజీ అతుల్ సింగ్

మూడేళ్లలో దోషులకు శిక్ష పడేలా కొత్త లక్ష్యం నిర్దేశించుకున్న ఏసీబీ

2025లో రెవెన్యూ శాఖలోనే అత్యధిక అవినీతి కేసుల నమోదు

అవినీతిపై సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఏసీబీ విజ్ఞప్తి



**ఆంధ్రప్రదేశ్, నవతరం :**

రాష్ట్రంలో అవినీతి తిమింగలాల పని పడతామని, వారిపై ఇప్పటికే నిఘా పెట్టామని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్ జనరల్ (డీజీ) అతుల్ సింగ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అవినీతికి పాల్పడిన వారికి మూడేళ్లలోనే శిక్ష పడేలా చేసి జైలుకు

# సూర్యాపేట జిల్లాలో 'జనంబాట'

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కవిత విమర్శలు**

- తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని ఆగ్రహం
- ముఖ్యమంత్రి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీత
- కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని వ్యాఖ్య



**తెలంగాణ, నవతరం :**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. 'జనంబాట'లో భాగంగా ఆమె సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు

మిగతాది 2 లో...

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ.1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు. 2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.

## ఎంజీ నరేగాను కొనసాగించాలి

చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ%ౌ%కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టానికి తెలంగాణ రాష్ట్రం వ్యతిరేకమని స్పష్టంగా తెలియజేయాలన్న ఉద్దేశంతోనే ఈ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పేద కూలీకి సంవత్సరానికి వంద రోజుల ఉపాధి కల్పించడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత 20 ఏళ్లుగా ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన వారిలో 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారని వెల్లడించారు.

## బంగ్లాదేశ్‌లో దాడికి గురైన హిందూ వ్యాపారి మృతి

స్థానికులు ఆయనను కాపాడి ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో హిందువులపై హత్యాకాండా సాగుతోంది. ఇటీవల దీపూ చంద్ర దాస్ హత్య జరిగింది. ఆ తర్వాత సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూకదాడిలో మృతి చెందాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరిగింది.

## ఇది ఘనమైన ఆరంభం

ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## కే ఆర్ కే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్.



**అనకాపల్లి జిల్లా నవతరం** మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్జీపి పాలెం లో కే ఆర్ కే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు సెమీఫైనల్స్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరసెట్టి రామకృష్ణ /రాంకీ విచ్చేసారు. ఈరోజు సెమీఫైనల్స్ లో యలమంచిలి టీమ్ కొక్కిరపల్లి టీమ్ పోటీపడగా యలమంచిలి టీమ్ పదిఎడు పరుగులు అధిక్యతతో గెలుపొందారు. మ్యాన్ అప్ ది మ్యాచ్ గెలిచిన టీమ్ మెంబర్ గణేశ్ కు రామక్రిష్ణ/రాంకీ చేతుల మీదుగా మెన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి మాజీ ఎంపీపీ వేగి గోపికృష్ణ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్లు సిద్దిరెడ్డి శ్రీనివాసరావు మజ్జి నిరంజన్ కుమార్ కలిగెట్ల సింహాద్రి మాజీ సర్పంచ్ ఎలమంచిలి వెంకట్రావు ఎన్టీఆర్ హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ మరియు కూటమి నాయకులు టీమ్ మెంబెర్స్ పాల్గొన్నారు...

## గొల్లపూడి బీసీ భవన్ నందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



**విజయవాడ నవతరం** స్త్రీల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా ఈరోజు విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ నందు రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత పరిశ్రమల శాఖామాత్యులు శ్రీమతి ఎస్. సవితమ్మ గారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి 195 వ జయంతి వేడుకల సందర్భంగా సావిత్రిబాయ్ పూలే గారి చిత్ర పటానికి నివాళులు అర్పించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో బీసీ తరగతులు ఎం డి %ు% డైరెక్టర్ మల్లికార్జున జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. వీరంకి. వెంకట గురుమూర్తి నాగవంశం చైర్మన్ శ్రీ.ఎరుబోతు. రమణారావు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె.ఈశ్వర రావు, కుమ్మరి శాలివాహన చైర్మన్ పేరేపి. ఈశ్వర్, మరియు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మి శైలజ మరియు గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన్ రావు మరియు డైరెక్టర్లు తుమ్మల చెంగయ్య పామర్తి వెంకటరామయ్య వెలగాన సూర్యనారాయణ నారాయణ మట్టా ప్రకాష్ మట్టా మంగయ్య మరియు వీరాస్వామి వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది





నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయడం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్టకాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

# సూర్యాపేట జిల్లాలో 'జనంబాట'

పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆమె ఆరోపించారు. తన పర్యటనలో భాగంగా ఆమె వివిధ వర్గాల ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడకక్కడే నిలిచిపోయాయని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధిలో తాను ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై దృష్టి సారించానని ఆమె అన్నారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించినట్లు తెలిపారు. గత ఏడాది తుపాను వచ్చి పాఠశాల మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

# అవినీతి తిమింగలాలపై ఏఐ అస్త్రం.




పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. అవినీతిపరుల బినామీ ఆస్తుల డేటాను సేకరించేందుకు తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఎన్టీఆర్ పరిపాలన భవనంలో అతుల్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. 2025 వార్షిక నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఏసీబీ కొత్త వ్యూహాలను, లక్ష్యాలను వివరించారు. ఈ సమావేశంలో ఏసీబీ డైరెక్టర్ ఆర్. జయలక్ష్మి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతుల్ సింగ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో కరుడుగట్టిన అవినీతిపరులపై నిఘా పెట్టాం. వారి బినామీల డేటాను ఏఐ ద్వారా సేకరిస్తున్నాం. ఈ ఏడాది అవినీతి తిమింగలాల పని పడతాం. అవినీతికి పాల్పడినవారిని మూడేళ్లలోనే జైలుకు పంపాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం," అని అన్నారు. ఐజీఆర్ఎస్ వ్యవస్థ నుంచి బినామీ ఆస్తుల రిజిస్ట్రేషన్ వివరాలు, అనుమానిత బ్యాంకు లావాదేవీలను ఏఐ ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. 2025లో రాష్ట్రవ్యాప్తంగా 115 కేసులు నమోదు కాగా, వాటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖలోనే 19 ట్రాప్ కేసులు ఉన్నాయని డీజీ వెల్లడించారు. గతేడాది ఏసీబీ కేసుల్లో శిక్షల రేటు 46 శాతంగా ఉందని, ఇది సంతృప్తికరంగా లేదని ఆయన అంగీకరించారు. శిక్షల రేటును పెంచేందుకు, కోర్టులో సాక్షులు మాట మార్చకుండా ఉండేందుకు ఇకపై వారి వాంగ్మూలాలను మేజిస్ట్రేట్ ముందు (సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద) నమోదు చేయిస్తామని చెప్పారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని డీజీ విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వ శాఖల్లో అవినీతి కట్టడికి ఏసీబీ ప్రయత్నాలు సరిపోవు. ప్రజలూ సహకరిస్తేనే అవినీతి రాకాసిని అణచివేయగలం. పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064, వాట్సాప్ నెంబర్ 9440440057లను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది రెవెన్యూతో పాటు మరో నాలుగు కీలక శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు ప్రకటించారు.

## సావిత్రిబాయి పూలే జన్మదినమే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం




**గన్నవరం నవతరం** భారతీయ విద్యా చరిత్రలో తొలి పంక్తి సావిత్రిబాయి పూలే పేరుతోనే మొదలవుతుంది. విద్యను కేవలం జ్ఞానం కాదు సామాజిక విముక్తి సాధనంగా మార్చిన ఆ మహనీయురాలి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం భారత విద్యా తాత్వికతకు కొత్త అర్థం ఇస్తుంది అని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ఈ రోజు గన్నవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కార్యాలయంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో అన్నారు. సావిత్రిబాయి శిక్షకురాలు కాదు సామాజిక విప్లవకారిణి అన్నారు. 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాల ద్వారా దళిత %-%బహుజన సమాజానికి విద్యా ద్వారాలు తెరిచారని, జాతి %-% లింగ వివక్షకు నేరుగా సవాలు చేశారని, విద్య అంటే అవకాశం కాదు, హక్కు అని భారతదేశానికి మొదటగా నేర్పింది సావిత్రిబాయే అన్నారు. ఆమె ఎదుర్కొన్న ప్రతిఘటన ఆమె నిలిపిన ఆదర్శం పాఠశాలకు వెళ్తున్న ఆమెపై రాళ్లు, మట్టి, మలమూత్రం వేయించిన కక్షాధిపతులు.ఆ సందర్భంగా ఆమె చెప్పిన మాట ఒక్కటే "నేను వెనుతిరిగితే, ఒక తరం వెనుకబడుతుంది." ఇదే భావజాలం ఆమెను విద్యా సమానత్వ ఉద్యమానికి ప్రథమ దీప్తిగా నిలబెట్టింది అన్నారు. జాతీయ గుర్తింపు ఎందుకు అవసరం? సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం అంటే సమానత్వం ఆధారిత విద్యకు సాంస్కృతిక న్యాయం చేయడం అణగారిన వర్గాల కృషికి గౌరవం ఇవ్వడం గురువు పాత్రను కేవలం బోధకత్వం నుంచి సామాజిక బాధ్యత దిశగా విస్తరించడం ఆమె చేసిన త్యాగం. బాలికల విద్యకు ప్రేరణ ప్రభుత్వ విద్యా విధానాల్లో సమానత్వం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ గన్నవరం పట్టణ అధ్యక్షుడు యం వెంకటేశ్వరరావు, ప్రకాష్, అన్నవరపు జయ లక్ష్మీ, కునపరెడ్డి రజినీ, ఆఫీస్ ఇంచార్జ్ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరహరిశెట్టి వైపే మొగ్గు చూపిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం



**విజయవాడ నవతరం** కాంగ్రెస్ హై కమాండ్ విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరుసగా నాలుగోసారి నరహరిశెట్టి నరసింహారావు కె పట్టం కట్టింది విధేయతకు పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యం ఉంటుందని మరొకసారి కాంగ్రెస్ పార్టీ నిరూపించుకుంది . సుదీర్ఘ కాంగ్రెస్ వాదిగా ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ జిల్లా స్థాయిలో మరియు అఖిలభారత కాంగ్రెస్ నెంబర్ గా ఆయన పార్టీలో పని చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రథసారథి షర్మిలా రెడ్డి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎప్పుడూ పని చేస్తానని 2029 లో రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మా లక్ష్యం అని విజయవాడ నగరంలో నా సహచరులకు అనుచరులకు అందరికీ నా కృతజ్ఞతలు మీకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.

# జాతీయ రహదారి మాసోత్సవం - 2026లో భాగంగా డిసెంబర్ 4 ఉదయం హెల్మెట్ అవగాహన కార్యక్రమం



( నవతరం- రాజమహేంద్రవరం) జాతీయ రహదారి మాసోత్సవం%-%2026 కార్యక్రమంలో భాగంగా, తూర్పు గోదావరి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ద్విచక్ర వాహన వినియోగ దారులకు హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మోరంపూడి ఫ్లైఓవర్ క్రింద నిర్వహించ నున్నట్లు తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో హెల్మెట్ ధారణ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహన ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బందితో పాటు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా పాల్గొని, రహదారి భద్రత నిబంధనలపై వాహనదారు లకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని జిల్లా రవాణా అధికారి తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రతను దృష్టిలో పెట్టుకుని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎల్‌బీఎస్‌ఎన్‌ఏఏ శిక్షణకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హాజరు



( నవతరం - రాజమహేంద్రవరం) తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి భారత ప్రభుత్వ డీఓపీటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 24వ విడత మిడ్ కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమానికి హాజరుకానున్నట్లూ శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ శిక్షణ లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్‌ఎన్‌ఏఏ), ముస్సోరిలో 05.01.2026 నుండి 30.01.2026 వరకు జరుగనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ, కలెక్టర్ శిక్షణ కాలంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌కు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. జిల్లా పరిపాలనా పనులు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.. కలెక్టర్ శిక్షణకు హాజరయ్యే కాలంలో జిల్లా పరిపాలనకు సంబంధించిన అన్ని విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార బాధ్యతలను జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ పర్యవేక్షిస్తారని ఆమె తెలియజేశారు.

# విక్రమ భట్టీశ్వరస్వామి వారి అన్నాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



(నవతరం- ఆలమూరు) ఆలమూరు - ధనుర్మాసం, ఆరుద్ర దర్శనం, పౌర్ణమి, శివముక్కోటి మహాపర్వదినం సందర్భంగా దక్షిణ భారతదేశంలో ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు భట్టీవిక్రమార్కేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న భట్టీశ్వరస్వామి వారి అన్నాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే బండారుకు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బండారు అన్నాభిషేకం కార్యక్రమం దర్శించుకున్నారు. పార్వతీ సమేత భట్టీశ్వరస్వామి వారికి, పార్వతీ సమేత విక్రమార్కేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలమూరు నవ జనార్ధన స్వామి వారి ఆలయాన్ని శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు ఎమ్మెల్యే బండారుకు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశరు. ఆలమూరు లోని అత్యంత పురాతనమైన ఆలయాలను దర్శించుకోవడం ఆనందంగా ఉందని, కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు బండారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా బాల మందిర్ లో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



( కొత్తపేట- నవతరం) కొత్తపేట - డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం. కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో సావిత్రి భాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, కవయిత్రి, మహిళా హక్కుల కోసం పోరాడినా వీరవనిత, ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 సంవత్సరంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించారు. కుల, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరడారు. వితంతు పునర్వివాలను ప్రోత్సహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

# మహిళలకు సురక్షిత, ఒత్తిడి లేని పని వాతావరణం అవసరం

- లింగ భేదం లేని సమాన పని విభజనపై దృష్టి పెట్టాలి
- విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు అవసరం
- రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజా



( నవతరం- రాజమహేంద్రవరం) మహిళలు పనిచేసే ప్రతి ప్రాంతంలో వారికి సురక్షితమైన, ఒత్తిడి లేని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ (క్యాబినెట్ ర్యాంక్) డాక్టర్ రావిపాటి శైలజ స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలోని సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావిపాటి శైలజా మాట్లాడుతూ, నేటి మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు సమతుల్యంగా నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని, ఇందుకు కుటుంబ సభ్యులు, కార్యాలయాల్లోని తోటి ఉద్యోగులు వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. మహిళలు తమకు కలిగిన హక్కులు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు నిజ జీవితంలో ఎదుర్కొనే సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో మార్గనిర్దేశం చేయాలని అన్నారు. సమాజంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో లింగ భేదం కనిపిస్తోందని, ఆడ%-%మగ అనే తేడా లేకుండా సమానంగా పని విభజన ఉండే విధంగా దృక్పథం మారాలని సూచించారు. విద్యార్థులను బాధ్యతగల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, అందుకే వారు విద్యతో పాటు నైతిక విలువలను కూడా బోధించాలన్నారు. అదేవిధంగా మహిళలు ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నతవిద్య మండలి అధికారి కృష్ణవేణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్. కె. , ఐ సి డి ఎస్ పిడి టి. శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో విగ్రహ వివాదంపై చిర్ల జగ్గిరెడ్డి స్పష్టీకరణ

- శ్రీ కృష్ణదేవరాయలు లాంటి మహనీయుని పేరుతో రాజకీయాలు వద్దు.
- మహనీయులు శ్రీకృష్ణదేవరాయలపై అపవాదులు కాదు ప్రజల ప్రాణాలే కోసమే ఆందోళన.
- మహనీయుని విగ్రహాలు రాత్రి పూట ప్రతిష్టించాల్సిన అవసరం ఏముంది.
- నేను విగ్రహం పెట్టే ఆ స్థలానికి మాత్రమే వ్యతిరేకం కానీ ఆ మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి కాదు.
- శ్రీ కృష్ణదేవరాయలు వారి చిత్రపటాన్ని అవమానించానని అసత్య ప్రచారంలో నిజం లేదు.
- అసత్య ప్రచారాన్ని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధం.
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.



(నవతరం- రావులపాలెం) రావులపాలెం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన విగ్రహ ఏర్పాటు సంఘటనపై స్పందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. శనివారం సాయంత్రం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు వారి చిత్రపటాన్ని అవమానించామని, కాళ్ళ కింద వేసి తొక్కామని కూటమి ప్రభుత్వం వారు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆ ప్రచారంలో ఎటువంటి నిజం లేదని మహనీయుడి చిత్రపటాన్ని అవమానించలేదని ఒకవేళ నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధమని చిర్ల అన్నారు. అంత అర్ధరాత్రి మహనీయుని విగ్రహం ఎంకేఆర్ జంక్షన్ నందు ప్రతిష్టించాల్సిన అవసరం ఏముందని అందరితో చర్చించి అనుకూలమైన స్థలంలో రోడ్డు ప్రమాదాలు జరగని స్థలంలో విగ్రహాన్ని ప్రతిష్టిస్తే దానికి మా తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. అలాగే నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు వివిధ వర్గాల నుండి సర్ ఆర్డర్ కాటన్, అల్లూరి సీతారామరాజు, జ్యోతిరావు పూలే, అంబేద్కర్, హనుమాన్ విగ్రహాలు పెట్టమని నాకు అభ్యర్థన వచ్చిన అక్కడ తరచూ ఆక్సిడెంట్లు జరిగే ప్రాంతం కాబట్టి అప్పుడు తిరస్కరించాము, ఇప్పుడు కూడా అదే మాటపై ఉన్నాం. అది పూర్తిగా యాక్సిడెంట్ జరిగే స్థలమని గతంలో అక్కడ యాక్సిడెంట్ జరిగి ఒకరు ప్రాణాలు కోల్పోయారని, తరచుగా అక్కడ యాక్సిడెంట్ జరుగుతూ ఉన్నాయని అలాగే అదే రోడ్లో నాలుగు కళ్యాణ మండపాలు, స్కూల్లు, హాస్పిటల్ లు ఉండడంవల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆ ఉద్దేశ్య ప్రకారంగానే పంచాయతీ తీర్మానం ఉన్నప్పటికీ విగ్రహం పెట్టకూడదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నా సరే అక్రమంగా అర్ధరాత్రి పూట దిమ్మకట్టి శ్రీకృష్ణదేవరాయలు వారి చిత్రపటాన్ని అక్కడ ప్రతిష్టించడాన్ని ఆయన ఖండించారు. ఇది పూర్తిగా ప్రతిపక్షంలో ఉండి మేము చేస్తున్న ప్రతి కార్యక్రమానికి, కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రశ్నిస్తున్న తీరుకి మాపై బురద జల్లే కార్యక్రమాన్ని చేస్తున్నారని అన్నారు. ఆ మహనీయుని విగ్రహంపై నాకు వ్యతిరేకతలేదు, అది ప్రజలకు ఇబ్బంది కలిగించలేని చోట, ట్రాఫిక్ సమస్యలు తలెత్తలేని చోట ఏర్పాటు చేస్తే నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తానని అందించటం అదృష్టం అని ఆయన అన్నారు.

# రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం



(నవతరం - ఆలమూరు ) ఆలమూరు - ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతన్నల ఆస్తులకు పరిరక్షణగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం చింతలూరులో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ గ్రామసభలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల యాజమాన్య హక్కులను కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని అన్నారు. ఆ దుర్మార్గపు చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా వ్యవహరించిందని అన్నారు. జగన్ తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకల పాసు పుస్తకాలు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో తలెత్తిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# టూరిజం హబ్ గా ఆత్రేయపురం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ధ్యేయం

**డ్రాగన్ పడవ పోటీలకు సంబంధించి కయాకింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

కయాకింగ్ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనాలను అభినందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...





(నవతరం- ఆత్రేయపురం ) జనవరి 11,12,13 తేదీల్లో జరిగే డ్రాగన్ పడవల పోటీలకు సంబంధించి ఆత్రేయపురం మండలం తాడిపూడి వంతెన వద్ద శుక్రవారం జరిగిన కయాకింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీవో పి శ్రీకర్,ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు లతో కల్సి పాల్గొన్నారు. పులిదిండి నుంచి తాడిపూడి వంతెన వరకు పడవ మీద ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీలకు వన్నె తెచ్చే విధంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్వయంగా కయాకింగ్ కార్యక్రమంలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు కురిపించారు. గత సంవత్సరం జరిగిన పోటీలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరును తీసుకువచ్చాయన్నారు. ఈ సంవత్సరం ఈ పోటీలను మరింత రెట్టింపు ఉత్సాహంతో మరింత బాగా నిర్వహించడానికి సన్నద్ధమయ్యామన్నారు. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డిఓ పి శ్రీకర్, టూరిజం అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు ఇందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బొబ్బర్లంక నుంచి లొల్ల లాకుల వరకూ రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే మెయిన్ కెనాల్ ఇక్కడ ఉండడం మన అదృష్టమన్నారు. ఈ కెనాల్ లో వాటర్ స్పోర్ట్స్ ని, డ్రాగన్ పడవల పోటీలను ఏర్పాటుచేసి భవిష్యత్తులో పెద్ద టూరిజం హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ తప్పక ఫలిస్తాయని తెలిపారు. అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.









## చిర్ల జగ్గరెడ్డిపై చర్యలు తీసుకోవాలి - కాపు శ్రీకృష్ణదేవరాయ సంఘం ఫిర్యాదు



( నవతరం- ఆత్రేయపురం ) ఆత్రేయపురం - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గరెడ్డి కాపుల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆత్రేయపురం మండలం శ్రీకృష్ణదేవరాయల కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ వద్ద సంఘ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా చిర్ల జగ్గరెడ్డి వ్యాఖ్యలు, ప్రవర్తన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాపులను తొక్కే ధోరణితో వ్యవహరించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇలాంటి వివక్షాత్మక చర్యలను వెంటనే నిలిపివేయాలని, చిర్ల జగ్గరెడ్డిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాపులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరి సుబ్బారావు, కాయల జగన్నాధం, మెర్ల రాము, తోట రజిని, పెండేం వెంకన్న, ఎపుగంటి సుబ్బారావు, బోడపాటి సుబ్బ రాయుడు, పంచదార నాగరాజు, ఎరుబండ రాజు తదితరులు పాల్గొన్నారు

## విజేత సూపర్ మార్కెట్స్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్..



శేరిలింగంపల్లి నవతరం ప్రతినిధి.. నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని విజేత సూపర్ మార్కెట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్ మోహన్ రావు ని ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు కి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.

## సీనియర్ నాయకులు ముళ్వ సత్యనారాయణ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు..



శేరిలింగంపల్లి నవతరం ప్రతినిధి. నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మొవ్వ సత్యనారాయణ ను శాలువ తో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## బి ఎస్ పి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వేడుకలు





నవతరం - శేరిలింగంపల్లి : సావిత్రిబాయి పూలే 195 పుట్టినరోజు సందర్భంగా ఎం ఐ జి లో గల శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్లో సావిత్రిబాయి పూలే 195 పుట్టినరోజు వేడుకలు బి ఎస్ పి.పటాన్ చేరు నియోజకవర్గం అధ్యక్షుడు పడమటి శ్రీశైలం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు ఈమె వల్ల మహిళలకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల మహిళలకు చదువు చెప్పి ఎంతోమందిని జ్ఞానం వైపు నడిపించిందనీ, ముఖ్యంగా మాత సావిత్రిబాయి పూలే వల్లే చదువులు వచ్చాయన్నారు. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయురాలకు ఆమె జీవిత చరిత్రను వివరించి,. ఉపాధ్యాయురాలను సన్మానించారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ పటాన్ చేరు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ సుంకు వినయ్ కుమార్, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ కుమార్, సీనియర్ నాయకులు బీఎస్పీ సంజీవ, జనార్దన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం డివిజన్ ల సమావేశం..



శేరిలింగంపల్లి నవతరం ప్రతినిధి.. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మియాపూర్ డివిజన్లో పరిధిలోని నూతనంగా ఏర్పడ్డ డివిజన్లలో కాషాయపు జెండా ఎగరాలని డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది డివిజన్లోని శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు , ముఖ్య కార్యకర్తల సమావేశం మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్చార్జి ఆలే భాస్కర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు బల్దా అశోక్, రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్ రావు, మనోహర్ , ఆకుల మహేష్, కుమారస్వామి విజేందర్ సింగ్ గుండె గణేష్ ముదిరాజ్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ గౌడ్, చందు, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, రత్నకుమార్, ఆంజనేయులు నాగేశ్వరరావు, డి ప్రసాద్, ఎం సురేష్, శివరాజ్ బాబు, వినోద్, కే ప్రసాద్, వెంకట్, సిద్ధు, ఠాగూర్, వెంకట్, రాము, శ్రీధర్, చోటారాం, సోను, డేవిడ్, ప్రసన్న, కమల్ పాండే, సత్యనారాయణ అప్పారావు, కాసిం, రెడ్డమ్మ, లక్ష్మి, ముఖేష్, రవికాంత్, సుమన్, శీను, బజరంగ్దళ్ శ్రీధర్ రెడ్డి, అనిల్, దత్తు, రవీంద్ర నాయక్, అభి, అన్ని మోర్చా ల అధ్యక్షులు బీజేవైఎం ఆకుల మన్యం ఓ బి సి మోర్చా బాలు యాదవ్ ఎస్టి మోర్చా రవీందర్ నాయక్, ఎస్సి మోర్చ పత్తి బసవ శివ, మహిళా మోర్చా మాధురి మైనార్టీ మోర్చా రురాసింగ్ మరియు పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ వారం అన్నదానం....



చందానగర్. జనవరి 3 హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హెూప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హెూప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3050 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హెూప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమాని రేణెంగి రవి తిరుపతి నుండి విచ్చేసి అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో హెూప్ సభ్యులు ఘాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వి. విష్ణు, మారం ప్రసాద్, మీసాల పీటర్, ఎ. శంకర్ ముదిరాజ్, ముత్యాల విజయ్కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్, శ్రీదత్తు తదితరులు పాల్గొన్నారు.



Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU,and Printed at: Kanthi Publications, Door No:2-504/1,Adityanagar colony,Arasavalli, Srikakulam, Andhra Pradesh State,532401, India,Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No:18-11-12/1,Krishnanagar, Rajamahendravaram,East Godavari